RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 313 | శుక్రవారం | 17 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## టీఎస్ పీఈసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు



2

## సీఈసీ ముందు హాజరైన సీఎస్, డీజీపీ



ప్రభాత సూర్యుడు, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీస్ గుప్తా గురువారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసి వివరించారు. ఈనెల 13న జరిగిన ఎన్నికల రోజు, మరుసటి రోజు రాష్ట్రంలోని పలు జిల్లాలో హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దీనిపై గురువారం మధ్యాహ్నం స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఇద్దరిని ఆదేశించడంతో సీఎస్, డీజీపీ ఢిల్లీకి బయలు దేరి సీఈసీని కలిశారు. పల్నాడు, కారంపూడి, చంద్రగిరి, తాడిపత్రిలో ఘర్షణలు ఎందుకు జరిగాయని, పోలీసుల నిఘా సంస్థ ఎందుకు గట్టి చర్యలు తీసుకోలేకపోయిందని ప్రశ్నించారు. పోలింగ్ రోజున పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించిన విషయాన్ని ఎన్నికల పరిశీలకులు ఈసీకి నివేదిక ఇవ్వడంతో వాటి గురించి కూడా ఇద్దరిని ప్రశ్నించారు. బందోబస్తు విషయంలో నిర్లక్ష్యం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# కాంగ్రెస్‌లో క్యాంపుల కలకలం

- రహస్యంగా భేటీ అవుతున్న కీలక నేతలు
- భట్టీ-దుద్దిళ్ల భేటీ,పొంగులేటి కేరళ టూర్ వెనక మతలబేంటి
- మున్ముందు ఏదో జరగబోతుంది : రాజకీయా విశ్లేషకులు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు పూర్తైపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక నుంచి పూర్తి స్థాయిలో పరిపాలనపై దృష్టిపెడుతానని చెబుతున్నారు. రుణమాఫీ,కాంగ్రెస్ హామీల పూర్తిస్థాయి అమలు, మండలాలు, జిల్లాల రేషనైలేషన్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతానని అంటున్నారు. అయితే టీ-కాంగ్రెస్ బాస్‌గా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన ఈ కామెంట్స్ సంగతి అటుంచితే..ఆ పార్టీలో కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మంత్రి వర్గానికి చెందిన కొందరు ముఖ్యుల వ్యవహార శైలితో అప్పుడే కాంగ్రెస్‌లో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీకి సంబంధించిన కీలక నేతలు రహస్యంగా భేటీ అవుతుండడంతో..ఈ ప్రచారానికి మరింత ప్రయార్టీ ఏర్పడినట్లైంది.రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసిన వెంటనే రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన స్వంత ఊరు ధన్వాడలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారివురు సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదే టైంలో ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలతో పాటు తన అనుయాయులతో కేరళ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం మంత్రుల భేటీలు, టూర్ల గురించి అస్సలు మాట్లాడడం లేదు. ఎన్నికలు పూర్తైనందున ఇక నుంచి పరిపాలనపైనే పూర్తిస్థాయిలో నజర్ పెట్టనున్నట్లు చెప్పుకొస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి ఈ రకమైన స్టేట్ మెంట్స్ ఇస్తున్నప్పుడు..భట్టీ-దుద్దిళ్ల భేటీ,పొంగులేటి కేరళ టూర్ వెనక ఉన్న మతలబేంటి అనే

2

## బీజేపీ 12 లోక్‌సభ స్థానాల్లో గెలుస్తుంది

ప్రభాత సూర్యుడు, మల్కాజిగిరి : తెలంగాణలో 13 నుంచి 14 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అంచనావేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాగా బీజేపీ 12 లోక్‌సభ స్థానాల్లో గెలుస్తుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తంచేశారు. మోదీ పాలనలో భారత్‌లో హింసకు తావులేకుండా ప్రశాంతకు నిలయంగా మారిందన్నారు బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్. ప్రపంచంలోనే



2

## అచ్చంపేటలో రౌడీయిజం పెరిగిపోయింది

- బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు

ప్రభాత సూర్యుడు, హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై ఆ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఈ దాడులపై కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డితో కలిసి డీజీపీ రవి గుప్తాకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్

2



## హైదరాబాద్‌లో భారీ వర్షం..



2

ప్రభాత సూర్యుడు :హైదరాబాద్ : నిన్న మొన్నటివరకు మండే ఎండలపై అలెర్ట్‌లు ఇప్పుడు దంచి కొట్టే వానలపై అలెర్ట్‌లు వస్తున్నాయ్. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయ్.. హైదరాబాద్‌లోనూ గత వారంలో వర్షం బీభత్సం సృష్టించింది. అయితే.. ఇప్పుడు మరోసారి వాతావరణ శాఖ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన చేయడం భయపెడుతోంది. ఇవాళ, రేపు హైదరాబాద్ నగరంలో వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ.. కాసేపట్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించింది. వాతావరణశాఖ హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన



## మోదీ కనుసన్నల్లో కేసీఆర్

ప్రభాత సూర్యుడు :హైదరాబాద్ మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న కామెంట్స్‌పై కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి స్పందించారు. పద్మశాలిలు నిరోద్‌లు అమ్ముకోవాలంటూ తాను వ్యాఖ్యలు చేసినట్లుగా కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను పద్మశాలిలను అనలేదనీ, ఒక వ్యక్తితో వేరే సందర్భంలో మాట్లాడిన వాటిని కట్అండ్ పేస్ట్ చేసి వైరల్ చేశారని తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన వాటిని అమ్ముకుంటే తప్పు లేదని కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ భవిష్యత్తు కోసం మోదీ దగ్గర మోకరిల్లిన పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్

2

## వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి




ప్రభాత సూర్యుడు :హైదరాబాద్ హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సెక్రటేరియట్‌లోని అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలపై సచివాలయంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో రేవంత్ రివ్యూ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. సీఎం రేవంత్ సెక్రటేరియట్‌లో నిర్వహిస్తున్న సమావేశంలో రాష్ట్రానికి వివిధ మార్గాల్లో వచ్చే ఆదాయంపై

2

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com
www.prabhathasuryudu.com శుక్రవారం 17 - 05 - 2024


# కాంగ్రెస్‌లో క్యాంపుల కలకలం

అంశమే ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ మారింది.లోక్ సభ ఎన్నికలకు ముందు టీ-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తామేమీ కూల్చబోమని..కానీ,దాని అంతల అదే కూలిపోతే మాత్రం మేమేం చేయలేమని చెప్పుకొచ్చారు. ఇక రెండు రోజుల క్రితం బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా కీలక వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని వెల్లడించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇవే సంకేతాలిచ్చారు. దీంతో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తికా గానే..కాంగ్రెస్ సర్కార్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చనే ప్రచారం జోరుగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న మంత్రులు కూడా క్యాంపు రాజకీయాలు నడుపుతుండడంపై ఆసక్తికర చర్చ మొదలైంది. పొంగులేటి కేరళ వెళ్లడం..విక్రమార్క,శ్రీధర్ బాబు భేటీ కావడంతో..అప్పుడే సర్కార్‌లో లుకలుకలు మొదలయ్యాయనే టాక్ వినిపిస్తోంది. వెరసి టీ-బీజేపీ నేతల స్టేట్ మెంట్లు.. ఇటు అమాత్యుల వరుస భేటీలతో రేవంత్ సర్కార్‌కు ఏదో ఒక రకంగా


మొదటిపేజీ తరువాయి

ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడవచ్చనే డిస్కషన్ మాత్రం జరుగుతోంది.అయితే ఇదే అంశాన్ని టీ-పీసీసీ నేతల వద్ద ప్రస్తావించినప్పుడు మాత్రం తమ పార్టీలో అలాంటి క్యాంపు రాజకీయాలేం నడవడం లేదని కొట్టిపారేస్తున్నారు. కేవలం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున పొంగులేటి విడిది కోసం కేరళకు వెళ్లి ఉంటారని చెబుతున్నారు. అలాగే భట్టివిక్రమార్క-దుద్దిళ్ల శ్రీధర్ బాబు భేటీ వెనక కూడా అంతలా అంతర్యమేమీ లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే కాంగ్రెస్ నేతల వివరణలు ఎలా ఉన్నా.. మున్ముందు ఏదో జరగబోతుందనే అంచనాను రాజకీయాలు విశ్లేషకులు వేస్తున్నారు. అయితే ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ ఎలా ఉన్నా..చూడాలి మరీ మరికొద్ది నెలల్లో ఏం జరగనుందనేది.

# బీజేపీ 12 లోక్‌సభ స్థానాల్లో గెలుస్తుంది


మొదటిపేజీ తరువాయి

స్ట్రాంగ్ పొలిటికల్ లీడర్‌గా మోదీ ఎదిగారన్నారు. నల్గొండలో నిర్వహించిన పట్టభద్రుల సన్నాహక సమావేశంలో ఆయన ఈ కామెంట్లు చేశారు. బీఆర్ఎస్ కి రెండోసారి ప్రజలు అధికారం ఇస్తే..అహంకారంతో వ్యవహించారని విమర్శించారు. సాధ్యంకాని హామీలతో కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తక్కువ సమయంలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కూడా బీజేపీకి ఓటేశారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలోనూ బీజేపీ సత్తా చాటుతుందన్నారు.

# మోదీ కనుసన్నల్లో కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీకి ఓటు వెయ్యండని బీఆర్ఎస్ నేతలే చెప్పారన్నారు. లిక్కర్ రాణి, కూతురు కవితను జైలు నుంచి విడిపించడానికి బీజేపీకి కేసీఆర్ ఓట్లు వేయించారని విమర్శించారు. నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. మోదీ కనుసన్నల్లో కేసీఆర్ ఉన్నాడు. కొడుకుని ముఖ్యమంత్రిని చేయాలని నన్ను ఆడిగాడని స్వయంగా మోడీనే చెప్పిండు. వాళ్ళ మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ఏంటో తెలియాలి. కేసీఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్ ఎవరు కోన్ కిస్కా. బీఆర్ఎస్ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. అధికారంలో ఉన్నప్పుడు జల దోపిడీ చేసింద్రు. సిరిసిల్ల జిల్లా పొలాలను ఎండబెట్టి ఆయన పొలాలకు నీళ్లు తీసుకెళ్లిండు. బతుకమ్మ చీరల పేరుతో కేటీఆర్ దోపిడీ చేసిండు" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం..


మొదటిపేజీ తరువాయి

చేయడంతో నగరవాసులు వణికిపోతున్నారు. ఇప్పటికే సిటీ వ్యాప్తంగా నల్లటి మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, బృందాలు అప్రమత్తమయ్యాయి. వర్షం వల్ల సమస్యలు తలెత్తితే, సహాయం కోసం డీఆర్ఎఫ్ నెంబర్లు 040-21111111, 9000113667 సంప్రదించాలని అధికారులు సూచించారు. ఐపీఎల్ 17వ సీజన్‌లో ప్లేఆఫ్స్ బెర్తుకు హైదరాబాద్ చేరువగా వచ్చే అవకాశాన్ని వరుణుడు లాగేసుకుపోయే అవకాశం కనిపిస్తోంది. గుజరాత్‌తో హెూం గ్రౌండ్‌లో జరగనున్న మ్యాచ్‌లో గెలిస్తే చాలు ఇతర జట్లతో సంబంధం లేకుండా నాకౌట్‌కు వెళ్లిపోతుంది. కానీ భారీ వర్ష సూచనతో మ్యాచ్ జరుగుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అచ్చంపేటలో రౌడీయిజం పెరిగిపోయింది

ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసుల సమక్షంలోనే విచక్షణారహితంగా పట్టపగలు దాడులకు తెగబడుతున్నరు. అచ్చంపేటలో రౌడీయిజం పెరిగిపోయింది. ఇదంతా సీఎం రేవంత్ రెడ్డికి తెలిసే జరుగుతుంది. అచ్చంపేటలోనే పుట్టి పెరిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి ఆయనకు తెలవదని నేను అనుకోను. మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డికి ప్రాణ హానీ ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో దాడులకు చోటివ్వలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయి. దాడిలో గాయపడ్డ బాధితులు ఫిర్యాదు చేస్తే పట్టించుకునే నాధుడే లేడు. గువ్వల బాలరాజుకు, తనకు ప్రాణహాని ఉంది. రక్షణ ఇవ్వాలంటూ డీజీపీకి ఫిర్యాదు చేశాం. బాధిత మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం. దాడిలో గాయపడి చికిత్స తీసుకుంటున్న వారి దగ్గరికి వచ్చి ప్రాణహాని ఉందని నేరుగా పోలీసులే చెప్తున్నారని బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.


మొదటిపేజీ తరువాయి

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

మార్గాల్లో వచ్చే ఆదాయంపై అధికారులతో చర్చిస్తున్నారు. వాణిజ్య పన్ను, రవాణా, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, స్టాంప్స్, మైనింగ్ శాఖల్లో ఆదాయ రాబడి వివరాలపై సీఎం ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం నిధుల సేకరణపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఆదాయవనరులను అన్వేషిస్తోంది.

# శ్రీశైలంలో తప్పిన పెను ప్రమాదం

ప్రభాత సూర్యుడు : నంద్యాల : శ్రీశైలంలో పెను ప్రమాదం తప్పింది. శ్రీశైలం శిఖరేశ్వరం సమీపంలో బొలేరో వాహనం అదుపుతప్పి లోయలో పడింది. అయితే లోయలో పడి చెట్టుకు ఢీ కొట్టి వాహనం ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ప్రమాద సమయంలో బొలేరో వాహనంలో 15 మంది ప్రయాణిస్తున్నారు. అయితే వీరంతా స్వల్ప గాయలతో సురక్షితంగా బయటపడ్డారు. వీరంతా కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన యాత్రికులుగా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను సుండిపెంట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మల్లన్న దర్శనార్థం శ్రీశైలం వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.



# టీఎస్ పీఈసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ : టీఎస్ పీఈసెట్ 2024 దరఖాస్తుల గడువు పొడిగించినట్లు కన్వీనర్ రాజేశ్ కుమార్ ప్రకటించారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది టీఎస్ పీఈసెట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీపీఎడ్‌లో ప్రవేశాల కోసం ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం డిగ్రీ పూర్తయిన విద్యార్థులతో పాటు ఫైనల్ సెమిస్టర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జూన్ 10 నుంచి 13వ తేదీ మధ్యలో టీఎస్ పీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించనున్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

- సీసీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ
- కౌంటింగ్ కేంద్రం వద్ద నిరంతరం సాయుధ బలగాల పహారా
- కౌంటింగ్ కేంద్రం వద్ద144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు
- స్ట్రాంగ్ రూమ్ ల లాక్ బుక్ లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు



ప్రభాత సూర్యుడు : పటాన్ చెరు : జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రశాంత వాతావర ణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన పటాన్ చెరు సమీపంలోని రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఈవీఎం సెక్యూరిటీ లాక్ బుక్ రిజిస్టర్స్ లను, మూడు అంచెల సెక్యూరిటీ ఏర్పాటును సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్భ ముగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సం ఘం మార్గదర్శకాలకు అనుగుణంగా లోటుపా ట్లకు తావులేకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద పకడ్బందీ సెక్యూరిటీ చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. ఐడి కార్డు లేకుండా ఎవరిని అనుమతించవద్దని సిఆర్పిఎఫ్ సెక్యూరిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈవీ ఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలి ంచేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశా రు. గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ సీల్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బం ది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, పంచా యతీరాజ్ ఈఈ సురేష్, తహశీల్దార్ రంగారావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జేసీ ఫ్యామిలీ హైదరాబాద్‌కు తరలింపు



ప్రభాత సూర్యుడు అనంతపురం : భారీ భద్రత మధ్య తాడిపత్రిలోని జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీని పోలీసులు హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. జేసీ దివాకర్ రెడ్డి, ఆయన కుమారుడు జేసీ పవన్ కుమార్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పోలీసులు గురువారం హైదరాబాద్‌కు పంపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి భార్య, సోదరి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారి సహాయకులను జేసీ ఇంట్లోని పంపేందుకు పోలీసులు అంగీకరించ లేదు. ఈ విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి.. హైదరాబాద్ నుంచి తాడిపత్రి చేరుకున్నారు. అయితే పవన్‌ను సైతం తన ఇంట్లోకి పంపేందుకు పోలీసులు ససేమీరా అన్నారు. దీంతో తన కన్నతల్లి అనారోగ్యంతో ఉంటే.. తనను ఇంట్లోకి వెళ్ల వద్దంటు అడ్డుకుంటున్న పోలీసులపై పవన్ మండిపడ్డారు. ఆ క్రమంలో పవన్ కుమార్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం తాడిపత్రిలో ఉండడానికి వీలు లేదంటూ.. అతడిపై పోలీసులు తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారు. ఆ క్రమంలో జేసీ ఫ్యామిలీని భారీ భద్రత మధ్య హైదరాబాద్ తరలించారు. పోలింగ్ అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తాడిపత్రిలో పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఆ క్రమంలో జేసీ దివాకర్ రెడ్డి నివాసం వద్ద.. ఆయన రాజకీయ ప్రత్యర్థి కేతిరెడ్డి నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

# ప్రమాదవశాత్తు బిల్డింగ్ గోడ కూలి ఒకరి మృతి





- మరో ఇద్దరికి గాయాలు - బొల్లారం లక్ష్మి నగర్ లో ఘటన

ప్రభాత సూర్యుడు : పటాన్ చెరు: పటాన్ చెరు నియోజకవర్గం ఐడిఏ బొల్లారం పారిశ్రామి కవాడలో బుధవారం అర్ధరాత్రి విషాదం చోటు చేసుకుంది. బిల్డింగ్ గోడ కూలి ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక లక్ష్మి నగర్ కాలనీలో బిల్డింగ్ గోడ కూలి ఒకరి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బిల్డింగ్ మూడో అంతస్తు పిట్ట గోడకు ఆనుకుని దిపాకర్ అనే వ్యక్తి ఫోన్ మాట్లాడుతున్నాడు. అయితే ఒక్కసారిగా ఆ పిట్టగోడ కూలి పక్కనే ఉన్న రేకుల ఇళ్లపై పడిపోయాడు దీపాకర్. రేకుల ఇంట్లో నిద్రిస్తున్న భార్యాభర్తల్లో భర్త జయదేవ్ స్పాట్ లోనే మృతి చెందాడు. భార్య సబిత, కొడుకుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడ్డ బాధితులను స్థానిక సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

# ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం



ప్రభాత సూర్యుడు : అమరావతి : ఏపీలో ఇసుక తవ్వకాల కొనసాగింపుపై సుప్రీం కోర్టు మండిపడింది. కోర్టు ఆదేశాలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ఏపీ అధికారులకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఫిర్యాదు స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని, టోల్‌ఫ్రీ నంబర్, ఈ మెయిల్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించింది. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసి ఎన్జీటీకి సహకరించాలని స్పష్టం చేసింది. జూన్ 9లోపు ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలని స్పష్టం చేసింది.

# మళ్లీ మనమే గెలుస్తున్నాం



ప్రభాత సూర్యుడు : ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోసారి వైఎస్సార్‌సీపీ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని ఐ ప్యాక్ కార్యాలయంలో టీం సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసినందుకు ఐ ప్యాక్ టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులతో మాట్లాడుతూ మరోసారి ఏపీలో అధికారంలోకి వస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో కంటే ఎక్కువ సీట్లు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతేడాదిన్నర కాలంగా ఐప్యాక్ టీం అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఎంపీ సీట్లు సైతం గతంలో కంటే ఎక్కువ వస్తాయని జగన్ స్పష్టం చేశారు. ఈ సారి ఏపీలో వచ్చే ఫలితాలను చూసి దేశం షాక్ అవుతుందన్నారు. ఈ ఐదేళ్లకు మించిన గొప్ప పాలనను అందించబోతున్నామని జగన్ స్పష్టం చేశారు. 2019లో వైఎస్ఆర్సీపీకి 151 స్థానాలు వస్తాయని ఎవరూ ఊహించలేదంటూ గుర్తు చేశారు. ప్రజలు సుపరిపాలనను చూసి ప్రజలు మద్దతు ఇస్తారన్నారు. ప్రశాంత్ కిశోర్ మనకు వ్యతిరేకంగా మారారని.. అతను కూడా ఊహించలేని సీట్లు వస్తాయన్నారు. ప్రశాంత్ కిశోర్ చేసేది ఏమీ లేదని.. అంతా ఐప్యాక్ టీం చేస్తుందని.. వచ్చే ప్రభుత్వంలో ఐదేళ్ల ప్రజలకు ఇంకా మేలు చేద్దామన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందన్నారు.

# భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిందే..!

ప్రభాత సూర్యుడు : న్యూఢిల్లీ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీచార్జ్ బాదుడు షురూ కానుందని వచ్చిన రిపోర్టులకు భారతీ ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్ వ్యాఖ్యలు బలం చేకూర్చాయి భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిన అవసరం ఉందని గోపాల్ విట్టల్ అన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోనే టెలికం టారీఫ్‌లు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.200 పైన ఎఆర్‌పియు ఉందన్నారు. ప్రపంచంలోనే ఇది తక్కువన్నారు. భారతీ ఎయిర్‌టెల్ మార్చి త్రైమాసికం ఫలితాల వెల్లడి అనంతరం బుధవారం గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. పెట్టుబడికి తగిన ప్రతిఫలం పెరగాలంటే టారిఫ్‌లు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 5జి పెట్టుబడులకు ప్రతిఫలం తక్కువగానే ఉందన్నారు. ఇటీవల వొడాఫోన్ ఐడియా రూ.18,000 కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిధుల సమీకరణ స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. దేశంలో మూడు బలమైన ప్రయివేటు టెలికం ఆపరేటర్లతో సేవలు సరిపోతాయని అన్నారు. దీంతో పరోక్షంగా బిఎస్ఎన్ఎల్‌కు ఎసరు పెట్టాలని సంకేతాలు ఇవ్వడం గమనార్హం. ప్రస్తుత ఎన్నికల ఫలితాల తర్వాత ఛార్జీల పెంపునకు టెలికం కంపెనీలు ప్రణాళికలు వేస్తున్నాయని



బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఓ రిపోర్ట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు ధరలు పెంచాలని యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయని వెల్లడించిన విషయం తెలిసిందే. ఆర్థిక సంవత్సరం 2023-24లో భారతీ ఎయిర్‌టెల్ నికర లాభం రూ.7,467 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.1,49,982 కోట్లకు చేరింది. మార్చి త్రైమాసికంలో రూ.2,072 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గడిచిన మార్చి త్రైమాసికంలో ఒక్కో వినియోగదారుడిపై కంపెనీకి సగటు రాబడి 8 శాతం పెరిగి రూ.193 నుంచి రూ.209కు చేరిందని గోపాల్ విట్టల్ తెలిపారు.

# ఎగిసిన భారత వాణిజ్య లోటు

ప్రభాత సూర్యుడు : న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ బుధవారం తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్‌లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్‌లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. ''కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.'' అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి. పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగా యి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్‌లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్‌లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి. బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్‌తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు.

## ఎడిటోరియల్ EDITORIAL

# కుటుంబ వ్యవస్థను పటిష్టం చేద్దాం



ప్రభాత సూర్యుడు డెస్క్ : ఒక కుటుంబంలో తాత, అమ్మ మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి కుటుంబంలో ఉండేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇస్తూ, ఆయన మాటే వినేవారు. ఆ కుటుంబాలలో పెద్దల సంరక్షణలో పిల్లలు ఆనందంగా ఉండేవారు. కష్టసుఖాలు సమానంగా పంచుకునే ఆత్మీయులు, ఆపదలో ఆదుకునే బంధుమిత్రులతో ఒంటరితనం అనే భావన లేకుండా ఆనందంగా గడిపిన కుటుంబాలెన్నో ఉన్నాయి. కానీ నేడు చూస్తే ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఆధునిక ప్రపంచంలో చిన్న కుటుంబాలుగా మారాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కలసి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ను దెబ్బ తీసింది. అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 15న విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న విషయాన్ని గుర్తించి, కుటుంబ విలువలను తెలియజేయడం కోసం, ఉమ్మడి కుటుంబాల అవసరం గురించి వివరించడం కోసం ఈ రోజును ప్రత్యేకంగా కేటాయించారు. పూర్వకాలంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడం లేదు.

ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావ డం, పట్టించుకునేవారు లేకపోవడంతో విచ్చల విడిగా బతకడం, పిల్లలకు సంస్కృతి సాంప్రదాయం తెలియజేసే తాతలు, అమ్మలు లేకపోవడం, క్షణికావేశంలో నేరస్థులుకావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే నష్టాలను, తీవ్ర పరిణామాలను గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం 1993, మే 15న అంతర్జాతీయ కుంటుంబ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం అనే అంశాన్ని వివరిస్తూ ప్రజా చైతన్యంకోసం ప్రపంచ వ్యాప్తంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను వివరించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. విచ్ఛిన్నమవుతున్న కుటుంబాల మధ్య తిరిగి ప్రేమానురాగాలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని జరుపుకోవడానికి నిర్ణయించింది. కుటుంబ సమైక్యత గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, కుటుంబ పెద్దల నైపుణ్యాన్నీ, అనుభవాలను పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో ఈ రోజును జరుపుకుంటున్నాము.

కుటుంబ వ్యవస్థ మన సమాజం మనకు ఇచ్చిన ఒక గొప్ప అరుదైన కానుకగా భావించవచ్చు. కుటుంబం అనేది సమాజంలో ఒక ముఖ్యమైన భాగం. ఈ ప్రత్యేకత కారణంగా కుటుంబం వ్యక్తిని జాతికి అనుసంధానం చేస్తూ వసుధైక కుటంబం అనే దిశలో ప్రయాణానికి తోడ్పడుతున్నది. సామాజిక, ఆర్థిక భద్రతకు ఒక సంపూర్ణ వ్యవస్థ కావడంతో పాటు, కొత్త తరానికి సంస్కారాలు, విలువలు నేర్పే ముఖ్యమైన మాధ్యమంగా కూడా కుటుంబం వ్యవహరిస్తుంది. కుటుంబ వ్యవస్థ వల్ల సమాజానికి మనం ఇచ్చే సందేశం ఎంతో గొప్పది. ప్రపంచ దేశాల్లో భారత దేశ కుటుంబ వ్యవస్థలా మరెక్కడా లేకపోవడం అనేది మన ధర్మం గొప్పతనంగా భావించవచ్చు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, నాగరికత అభివృద్ధికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. పూర్వకాలం నుండి మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని చరిత్ర ద్వారా మనకు తెలిసిందే. మన దేశంలో ఉమ్మడి కుటుంబాల వారు ఆనందంగా ఉన్నారని మన చరిత్ర ద్వారా మనం తెలుసుకున్న నిజం. ఒక కుటుంబంలో తాత, అమ్మ మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి కుటుంబంలో ఉండేవి.

ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇస్తూ, ఆయన మాటే వినేవారు. ఆ కుటుంబాలలో పెద్దల సంరక్షణలో పిల్లలు ఆనందంగా ఉండేవారు. కష్టసుఖాలు సమానంగా పంచుకునే ఆత్మీయులు, ఆపదలో ఆదుకునే బంధుమిత్రులతో ఒంటరితనం అనే భావన లేకుండా ఆనందంగా గడిపిన కుటుంబాలెన్నో ఉన్నాయి. కానీ నేడు చూస్తే ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఆధునిక ప్రపంచంలో చిన్న కుటుంబాలుగా మారాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కలసి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ను దెబ్బ తీసింది. నేటి ఆధునిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించలేని పరిస్థితి నెలకొంది. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం లేదంటే మన కుటుంబ వ్యవస్థ ఎంత బలహీన పడిందో అర్థం చేసుకోవచ్చు. అందరూ డబ్బు సంపాదించే యంత్రాలుగా మారి, తల్లి దండ్రులను చూసుకొనే తీరికలేక వృద్ధాశ్రమాలలో వేస్తున్నారు.

ఉమ్మడి కుటుంబాలలో కలిసిమెలిసి ఉండే మనసులు కానీ, మనుషులు కాని లేక, పెళ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ చేతిలో పట్టుకొని ఒంటరై పోతున్నారు. సలహాలు సూచనలు ఇచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు ఉండక, జీవితమంటే విసుగు వచ్చే స్థాయికి నేటి యువత వెళ్లిందంటే కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉంది. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా కాపాడుకుంటూ, ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యతను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కుటుంబ వ్యవస్థ ముఖ్యోద్దేశాలు పిల్లలకు సమాజంలో ఒక స్థానాన్ని కల్పించడం, సంస్కృతిని వారికి అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంగా ఉండాలి.ఆడవారు, మగవారు వేరు వేరు పనులు పంచుకొని జీవనాన్ని సాగిస్తూ శ్రమవిభజనకు ఒక ఉదాహరణగా ఉంటుంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం దొరకని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా ఉన్నాయంటే విచారకరం. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మన దేశం పుట్టిల్లు. ఇప్పుడు అలాంటి ఉమ్మడి కుటుంబాలున్న వారిని వెతికినా దొరకడం లేదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత, చిన్న చిన్న కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం చూస్తున్నాం. అలాంటి తగాదాలను కుటుంబ పెద్దలుంటే సర్దిచెప్పి ఒకరిపై ఒకరికి నమ్మకం కలిగించేవారు.

సమన్వయం లోపించడం వల్ల విడాకులు తీసుకున్న వ్యక్తులు ఎందరో ఉన్నారు. కాబట్టి ఉమ్మడి కుటుంబ ప్రాధాన్యతను గుర్తించి వీలైనంత ఎక్కువ సమయాన్ని మనవలు మనవరాండ్రతో గడిపే అవకాశం తల్లిదండ్రులకిస్తూ నీతికథలు, పౌరాణిక కథలు చెప్పే అవకాశం ఇస్తూ కలిసి మెలసి ఉండి ఉమ్మడి కుటుంబ వ్యవస్థను బలపరిచేలా చేద్దాం. గౌరవం, త్యాగం, సంయమనం, ప్రేమ, ఆత్మీయత, ఓర్పు, ఒకరికొకరు సహకరించుకోడం, సంతోషకరమైన ఉమ్మడి కుటుంబానికి మార్గాలుగా భావించి ఈ లక్షణాలను కుటుంబ సభ్యులందరు కలిగి వుండేలా కృషి చేస్తే ఆనంద జీవనం అందించవచ్చు.